

# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



## *తెనాలి రామకృష్ణ - 7*

కవి పండితగోష్ఠిలో రాయలు" కవి శిఖామణులది ఏ సీమ?

కవి: కొండవీటి సీమ మహా ప్రభూ — అన వేమారెడ్డిగారిని ప్రశంసిస్తూ మేమొనక పద్యం చెప్పాను. దానికి అర్థం వివరించగలవారెవ్వరూ ఇంతవరకూ కనిపించలేదు. తమ కవి దిగ్గజాల పాండిత్య ప్రతిష్ఠ విని చెప్పగలరేమోనని వచ్చాను.

రాయలు : ఉహ్హుహ్హు. ఏమిటా పద్యం?

కవి: రాజనందనరాజు రాజాత్మజుల సాటి

తలప నన్నయ వేమ ధరణిపతికి –

భవ భవ భోగ సత్కళా భావములను — –

రామకృష్ణ –( భవ భవ భోగ సత్కళా భావములను ..అంతేగా, దీనికర్థం చెప్పడం) ఓ బ్రహ్మ విద్యా? చెబుతాను. ఈలోగా మీరు కూడా పద్యాన్ని గురించి కొంచెం ఆలోచించండి.

రామకృష్ణ – మేకతోకకు మేక తోక మేకకు మేక మేక తోకకు తోక తోక మేక

రాయలు దరహాసం – కవి ఇబ్బందిగా కదులుతాడు —

మేకతోకకు మేక తోక మేకకు మేక మేక తోకకు తోక తోక మేక " దీనికర్థం చెప్పండి. అందరూ నవ్వులు.

తాతచార్యులు: ఎక్కడినుంచి వచ్చాడో ఈ రామకృష్ణ. గడ్డి పోచలా వచ్చి గద్దలా కూర్చున్నాడు.

అప్పన్న: పక్కలో బల్లమై కూర్చున్నాడు స్వామి

(సాని) ఆస్థాన నర్తకి – ఆ, తమ పరువెక్కడ? ఆయనెక్కడ? నాలుగు కొక్కిరాయి కూతలు కూయగానే సరా? – !

రాయలు ఏకళ నున్నారో మెచ్చుకుంటున్నారు. వెగటు వేస్తే తన్ని తగలేస్తారు.

తాతచార్యులు – ఆ పని మనమే చేస్తే.

అప్ప: సెలవివ్వండి స్వామీ ఎలా?

తాతచార్యులు – ఎంత తపస్సంపన్నులైనా, విద్యావంతులైనా కాంత దాసులేగా –.

అప్ప – చిత్తం ఆడది వెంటబడితే కాదనడానికి అతనేం ప్రవరాఖ్యుడా?

నర్తకి – కానీ ఆ కాంత ఎవరో?

అప్ప —ఇంకెవరు? అయ్యవారికి అతి విశ్వాసపాత్రుమైన

తాతా – ఛీ అప్రాచ్యుడా

అప్పు– ఆగ్రహించకండి స్వామీ. ఆలోచించండి — ఆ రామకృష్ణ అసాధారణ వ్యక్తి. అతడిని రక్తిలోనికి దించాలంటే మన రాధాసానిని మించిన వ్యక్తి లోకంలో లేదు.

నర్తకి – ఆ భారం నామీద మోపకండి స్వామీ. మరెవరినైనా నియోగించండి.

తాతా – మరో మార్గం కనిపించడంలేదు రాధా . ఈ నాటకం నువ్వు ఆడక తప్పదు. మీ ఏకాంతం రాయలవారి కంటబడితే —

అప్పు – ఆపైన నేను మనవి చేస్తాను "పడితే రామకృష్ణ అధఃపాతాళానికి పడిపోయాడన్న మాటే.

తాతా – ఊ పిల్లవాడు మేనమామ వరస అతిధికి సత్కారం.

భోజనాల వద్ద పరిచారిక –..ఏలినవారు అయ్యవారిని వసంత మండపానికి రమ్మన్నారు – రామకృష్ణ. వస్తున్నాను వెళ్ళు —

అతిధిః ఈ వేళప్పుడు రాయలవారు వసంత మండపానికి వస్తున్నారా?

రామః ఆ...రాజకీయాలతో మనసు విసిగి ఏకాంతంగా విశ్రమించడానికి అటు దయచేస్తూ వుంటారు – అతిధి క్రూరంగా చూస్తాడు.

పూలతోటలో.. అభివాదన మహాప్రభూ —

రాధ ఎదురువచ్చి – అభివాదన మహా కవీ ––

ఓహో రాధాసానిగారా? ఇలా దయచేశారేం? రాయలవారి దర్శనానికా?

రాధ – ఈ కవి రాజుల దర్శనానికి.

కవి – ఎందుకు?

రాధ – ఏకాంతంలో నా మనసులోని కోరిక మనవి చెయ్యడానికి

కవి — ఏకాంతం ఇక్కడ కుదరదే, రాయలవారు రమ్మని వర్తమానం పంపారు. వచ్చే వేళయింది.

రాధ – శ్రీవారు రారు.

కవి – ఏం?

రాధ – వీరు రావద్దని మనవి చేశారు.

కవి – అలాగా అన్ని ఏర్పాట్లూ చేసుకునే వచ్చావన్నమాట – ఐతే ఇబ్బందే లేదు.

తాతా – రాయలవారితో ప్రవేశం – చాటుగా వుండి

కవి – ఏమిటీ నీ కోరిక?

రాధ – కూర్చోండి. మనవి చేస్తాను.

కవి — నిలుచున్నా వినిపిస్తుందిలే. మనవి చేసుకో.

రాధ – శారదాదేవి రెండు కళ్ళు ఏమిటి?

కవి – పరీక్ష చెయ్యడానికి రప్పించావా?

రాధ– కాదు పాఠం చెప్పడానికే.. ఊ సెలవియ్యండి. శారదా దేవి రెండు కళ్ళు ఏమిటి?

కవి –సంగీతం, సాహిత్యం

రాధ — ఆ రెండు కన్నులు కలిసి ఒక్క చూపు చూస్తే?

కవి – లోకం పరవశమౌతోంది.

రాధ – ఐతే లోకాన్ని పారవశ్యులని చేద్దాం.

కవి – ఎలా?

రాధమీ కవితా మాధుర్యాన్ని నా గానంతో జత చేర్చండి

కవి — నాకేమీ అభ్యంతరం లేదు. కానీ ఆచార్యులవారి కంట పడితే ప్రాణాలుంటాయా?

రాధ –ప్రేమించిన ఒక చిన్నారిని రక్షించలేవా? నా హ్రుదయంలో నీ రూపే నిండిపోయింది. నీవు తప్ప ఈ లోకమే లేదు. నా కోరిక తీర్చు. మాట్లాడవే? నీ మౌనం సహించలేను. అనుగ్రహించానని చెప్పు.

కవి – నీ కంటికి రంభ తనకి తానే వలచి వస్తే

రా – కవిని పట్టి లాగుతుంది.

కవి – ఎక్కడికి?

రధ – నా జీవితము, యవ్వనం సార్ధకం చేసుకుంటాను స్వామి. బయట పల్లకి సిద్దంగా ఉంది. మా యింటికి దయచేయండి. నా హృదయంతో పాటు సర్వసంపదులు తమకు సమర్పించుకుంటాను. నా సర్వసమూ మీదే.

కవి — ప్రతిఫలాక్షేప లేకుండానే నీ సర్వస్వమూ సమర్పించుకుంటావా?

రాధ — నా సర్వస్వమూ ఇక మీరే.

కవి — దానికే కాదంటానా? పద పోదాం

రాధ – ఎక్కడికి?

కవి – తుంగభద్రకి.

రాధ – ఏం జలక్రీడమీదకి మనసుపోయిందా? అయితే క్రీడా సరస్సు ఉందిగా

కవి — అబ్బే మన విహారానికి ఆ వైశాల్యం చాలదు. నదికే పోదాం

రా– అందులో మొసళ్ళున్నాయి

కవి – కనుకనే అందులో ఈదులాడాలి. భయం వేస్తే ఒకరినొకరు గాఢంగా కౌగిలించుకుందాం . మొసళ్ళు కలియబడి కండలు కొరుకుతుంటే, అప్పుడంలా కరకర మ్రింగుతూ వుంటే, ఆహా – ఆనందం — బ్రహ్మానందం. అంబా నీ అనుగ్రహం అంటూ ఏక కంఠంతో గానం చేద్దాం.

రాధ – కృష్ణా

అదీ వరస. అలా కృష్ణ నామస్మరణం చేస్తూ ఒక్క మునక వెయ్యి జీవితం నికశ్శేషంగా నాశనమైపోతుంది. తరతరాల వారికి మార్గదర్శకము అవుతుంది. ఊ.. జాగు పనికిరాదు. ఈ అదృష్టం పోతే మళ్ళీ రాదు.

రా.

రాధ – సామి – నాకు బుద్దొచ్చింది. నన్ను వదులు. నన్ను వదులు.

ఔను రాధా నీకూ నాకూ ఒకటే పిచ్చి– దీనికి మరణమే మందు. రా పట్టు.

రాధ – వద్దు. ఇంకెప్పుడూ ఈ పని చెయ్యను.

కవి – వీల్లేదు. నీకు బుద్ధొచ్చినా నాకు రాలేదు.ఇంటి వద్ద ఇల్లాలు ఉంది. ఎదుట నీవున్నావు. ఆమెని విడిచి పెడితే లోకం నన్ను బతకనివ్వదు. నిన్ను విడిచి నేను బతకలేను. మనకు స్వర్గ సుఖం ఈ లోకంలో లేదు. మన ప్రేమలు ఫలించాలంటే – మరణమే శరణ్యం . రా రాధా.

★★★★★★

రాయలు – మహా కవి. అసుర సంధ్యాసమయం. దివ్య నదీ తీరం ఆ అబల ఆక్రందనం ఈ – సాక్షాత్కారం. దీని అర్ధమేమిటి?

కవి. ఔను ప్రభూ పరిస్థితులు, పరిసరాలు నా నేరాన్ని నిరూపిస్తున్నాయి. శ్రీవారు ఏ దండన విధించినా సరే ఈ ఆశ్రితుడు స్వీకరిస్తాడు.

రాయలు – ఆచార్యవర్యా ఈ అపరాధానికి ఏ శిక్ష సమంజసమని తమ అభిప్రాయం?

తా – మహాప్రభూ హృదయ విదారకమైన ఆక్రందనం వినగానే మా మేధస్సు స్థంభించిపోయింది. అపరాధానికి అనుగుణ్యమైన శిక్షవేయండి. తమ నిర్ణయంతో మేము పరిపూర్ణంగా ఏకీభవిస్తాను.

రాయలు – మహాప్రసాదం రామకృష్ణ నీ అపరాధం లోకోత్తరం. అసామాన్యం. నిన్ను కనికరించం. యావజ్జీవం శ్రుంఖనా బద్ధుణ్ణి చేస్తున్నాం.

తా – మహా ప్రభూ

రాయలు – మహాకవీ – రాయలు తన మెడలోని హారాన్ని కవి మెడలో వేస్తాడు.

కవి ఆనందంగా స్వీకరిస్తాడు. అనురాగ స్మృతులతో నిన్ను మా స్నేహ పంజరాన బంధిస్తున్నాం. ఈ జన్మకి నీక్కికడ వాసం తప్పదు.

కవి – ధన్యుణ్ణి మహాప్రభూ అదే చిరకాల వాంఛితం కూడా. ఆ కోర్కె ఈ అసుర సంధ్య వేళ సాక్షాత్తూ సద్గురు సన్నిధిలో నెరవేరింది. విద్యా నగర సామ్రాజ్యలక్ష్మి సనాధుడు సాక్షాత్కరించి మ్రోగించాడు. ధన్యుణ్ణి.

నిష్క్రమిస్తారు.

రాయల ఏకాంతంలో ఉన్న అతిధి రాయలపై బాకు విసురుతాడు.

రాయలు – ఎవరక్కడ? ఎవడో ద్రోహి – పట్టి బంధించండి.

వాళ్ళంతా తిరిగి వస్తారు.

పట్టుబడినవాడి ముసుగు తీస్తారు.

రామకృష్ణ – ఆ ?

రాయలు – ఎవడువాడు.

తా – రామకృష్ణ బంధువే మహాప్రభూ

రాయలు – వాడిని కాళ్ళూ చేతులు కట్టి తుంగభద్ర మొసళ్ళకు వెయ్యండి.

తా – ఊరూపేరులేని పరదేశివి. ప్రభువు కవివని గౌరవించారు. ఆశ్రయమిచ్చారు. అలాంటి కరుణామూర్తిని అన్నంపెట్టిన స్వామిని హత్య చేయించటం ఇదేనా కృతజ్ఞత.

రామకృష – రామ రామ నేను ఏ పాపం ఎరుగను. బంధువని ఇంట చేరాడు. ఉద్యోగం ఆశించాడు. కానీ ఇంత కిరాతకానికి తలపడతాడని నాకు తెలీదు మహాప్రభో.

తా – ఇందులో నీకు సంబంధం లేదంటే ఎవరైనా నమ్ముతారా. ఈ కుట్రలో నీకు భాగం లేదంటే లోకం విశ్వసిస్తారా? మరే పౌరుడైనా శత్రువుల గూఢచారికి ఆశ్చయమిచ్చివుంటే న్యాయశాస్త్రప్రకారం తలతీయించాలి. నీపైగల అభిమానం విడిచి రాజధర్మాన్ని కూడా పాటించాలి కదా .

మా పాలనలో అందరికీ ఒకటే ధర్మం. ఒకటే దండన. ఇతడిని ఏనుగులతో తొక్కించండి.

కవి – శలవు మహాప్రభూ – ఈ దీనుడు ఏమైపోయినా లోకానికి లోటులేదు. అంబ కృపవల్ల తమకు గండం తప్పింది. నాకంతే చాలు శ్రీవారు శాశ్వతంగా వర్ధిల్లాలి. విజయీభవ మహా రాజా

★★★

(సశేషం)

COMMENTS